GOVERNMENT DEGREE COLLEGE,ARAKUVALLEY
ALLURI SITARAMA RAJU DIST-531 149

DEPARTMENT OF POLITICAL SCIENCE

BEST PRACTICES

TITLE: VOTER AWARENESS PROGRAMME

## OBJECTIVES:

- The primary objective of the Voter Awareness Programme is to help students recognize the importance of their right to vote.
- The Voter Education Programme enables students to understand that voting is a fundamental aspect of democracy and essential for ensuring public representation.
- Students are made aware that their vote has the power to drive change and create a positive impact on society.
- The programme aims to instill in students the understanding that voting is a crucial civic responsibility with the potential to shape the country's future.
- Voter awareness is essential among students, as it helps them realize that their voices are heard and that they can represent those who may not have the opportunity to express their views.
- Raising awareness about voting helps prevent politicians from misusing public funds by ensuring greater accountability.

CONTEXT:-

Developing the best practice of voter awareness is crucial to the process of implementing electoral reforms as it increases the voter turnout significantly. In the present context of criminalization of politics, it is imperative that the voters make an informed decision in order to make our democracy at truly people's government.

Voter awareness programmes such as Systematic voters education and electoral participation (SVEEP) by the election commission of India educates voters to increase awareness and there by elect persons with integrity and honesty thus leading to the Strengthening of democracy. In this context voter awareness assumes greater significance.

# 2022-2023 Academic Year

The sub Collector Office, Paderu, ASR Dist and National Service Scheme Units has been organized Voter Registration Awareness Programme on 06-12-2022. In this programme Sri.V.Abhishek I.A.S, Sub Collector, Paderu said about importance of vote in the democracy and made special campaign for voter registration at college. Those who have completed 18 years of age by Jan 1, 2023 should register themselves as voters by applying through Form 6 he said.



సూర్య Published Date : Wed,07Dec,2022 Download Clip

## ఓటర్ నమోదుపై అవగాహన

అరకులోయ మేజర్ న్యూస్ :స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒకటి రెండు ఆధ్వర్యంలో ఓటర్ నమోదుపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సబ్ కలెక్టర్ వి అభిషేక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు చాలా గొప్ప ఆయుధమని అర్హులైన వారు ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మహిళా డిగ్రీ కళా ప్రిన్సిపల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఓటర్ రిజిస్టర్లు కు భాగ్యస్వామ్యం చేసుకోవాలన్నారు. స్థానిక ఎమ్మార్వో ద్వారాకళాశాలల్లో 150 ఓటర్ల రిజిస్ట్రేషన్ చేయించిన దరఖాస్తులను ప్రిన్సిపాల్స్,వైస్ ప్రిన్సిపాల్, వై విజయలక్ష్మి, పి చలపతి రావు, ఎన్ఎస్ఎస్ పీవోల చేతుల మీదుగా సబ్ కలెక్టర్ అభిషేక్ కు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పివోలు కే పద్మలత పి నాగబాబు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య Published Date : Wed,07Dec,2022 Download Clip



ఈనాడు అల్లూరి సీతారామరాజు

బుధవారం 7 డిసెంబరు 2022 5

## ఓటరుగా నమోదు కావడం మన బాధ్యత

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి భారతీయుడు ఓటరు జాబితాలో ఓటరుగా నమోదు కావడం ప్రాథమిక బాధ్యత అని పాడేరు సబ్‌కలెక్టర్ అభిషేక్ అన్నారు. అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ అభిషేక్ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో ఓటరు నమోదు ప్రక్రియ చేపట్టారు. రెండు మూడు రోజులుగా నమోదు ప్రక్రియలో రిజిస్టర్ చేసుకున్న 150మంది విద్యార్థుల దరఖాస్తులను డిగ్రీ, మహిళా డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ నాయక్, రామకృష్ణ సబ్‌కలెక్టరుకు అందజేశారు. తహసీల్దార్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపల్ చలపతి, ఎన్ఎస్ఎస్ పీఓలు విజయ లక్ష్మి, నాగబాబు పాల్గొన్నారు.

కూనవరంలో ప్రదర్శన చేస్తున్న తహసీల్దార్, విద్యార్థులు

కూనవరం: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ అనసూర్య పిలుపునిచ్చారు. ఓటు హక్కు వినియోగంపై టేకులబోరు నుంచి కూనవరం వరకు ఇంటర్, డిగ్రీ విద్యార్థులతో కలసి ప్రదర్శన నిర్వహించారు.

అడ్డతీగల: ప్రతి ఒక్కరూ ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దారు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో మంగళవారం ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీఆర్వో బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు వార్త 26

బుధవారం 7 డిసెంబర్ 2022 7

## ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం

అరకులోయ, డిసెంబర్ 6 (ప్రభాతవార్త) స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలల్లో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా సబ్ కలెక్టర్ వి.అభిషేక్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది ఒక గొప్ప ఆయుధమని ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కళాశాలల ప్రిన్సిపాల్ డా.కె. భరత్ కుమార్ నాయక్, డా.సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ విద్యార్థి ఓటరు రిజిస్ట్రేషన్‌లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓ, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి.నాగబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యవ్యవస్థలో ఓటు హక్కు గొప్పతనంను తెలియజేశారు. స్థానిక ఎంఆర్ఓ మాట్లాడుతూ ఓటరుగా నమోదు చేసుకోవడం ప్రతీ ఒక్కరి విధి అని చెప్పారు. గత రెండు, మూడు రోజుల్లో కళాశాలల్లో ఓటరు రిజిస్ట్రేషన్ చేయించిన 150 దరఖాస్తులను ప్రిన్సిపాల్, ఎన్ఎస్పీఓ వైస్ ప్రిన్సిపాల్ పి.చలపతిరావు చేతుల మీదుగా సబ్ కలెక్టర్‌కి అందించారు.



సాక్షి అల్లూరి సీతారామరాజు జిల్లా

## ఓటు హక్కుపై అవగాహన అవసరం

పాడేరు సబ్‌కలెక్టర్ అభిషేక్

అవగాహన కల్పిస్తున్న సబ్‌కలెక్టర్ అభిషేక్

అరకులోయ రూరల్: ఓటు హక్కు ప్రయోజనాలపై అవగాహన అవసరమని పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులంతా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ భరత్‌కుమార్ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి తదితరులు పాల్గొన్నారు.

**Sri.V.Abhishek I.A.S, Sub Collector, Paderu**









The Department of Political Science has organized the National Voters Day Programme on 25-01-2023. Sri. V.Abhishek, Sub Collector Paderu presided over the observance of the 13$^{th}$ National Voter's Day at the College Premises. Sub Collector administered a pleadge to the college staff and students on this occasion. Sub collector distributed certificates and prizes to the students who won the college level Competitions held to create awareness on voting and elections.



# ప్రజాస్వామ్యానికి ఓటు ప్రాణవాయువు

**అరకులోయ, జనవరి 25, (ఆంధ్రపత్రిక) :** ప్రజాస్వామ్యానికి ఓటు ప్రాణవాయువు వంటిదని పాడేరు సబ్‌కలెక్టర్ వి.అభిషేక్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల్లో 13వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సబ్ కలెక్టర్ అభిషేక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలు పొందే ఓటు హక్కు దేశ తలరాతను మార్చే వజ్రాయుధంలాంటిదన్నారు. మతం, కులం, వర్గ విబేధాలు లేకుండా ఎటువంటి ఇబ్బందులకు ప్రభావితం కాకుండా ఎన్నికల్లో నిర్భయంగా ఓటువేసి సుపరిపాలనకు నాందిపలకాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరు ఓటుహక్కును విధిగా వినియోగించుకోవాని ఆయన సూచించారు. అర్హులైన యువతీ, యువకులు తక్షణమే ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటుతో సమాజ స్థాపనకు తమవంతు సహకారం అందించాలని ఆయన కోరారు. ఓటు విలువను ప్రతిఒక్కరికీ తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, సమాజ సేవలో అందరూ భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. అనంతరం నూతనంగా ఓటుహక్కు పొందిన యువతకు ఓటరు కార్డులను సబ్ కలెక్టర్ అందజేశారు. అదేవిధంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సీనియర్ సిటిజన్లకు, బెస్ట్ బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఆయన దుశ్శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఆ తరువాత అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ ఎ.వేణుగోపాల్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ భరత్‌కుమార్‌నాయక్, డాక్టర్ సిహెచ్.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, డిప్యూటీ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య Published Date : Thu,26Jan,2023 Download Clip

# డిగ్రీ కళాశాలలో ఘనంగా ఓటర్ల దినోత్సవం

అరకులోయ మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2, రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు పాడేరు సబ్ కలెక్టర్ వి అభిషేక్ చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ వి అభిషేక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా కీలకమని ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాల దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కుకు అర్హులని చెప్పారు.అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె భరత్ కుమార్ నాయక్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ ఓటు హక్కును ఆయుధంగా చేసుకుని తమకు అనుకూలమైన నాయకులను ఎన్నుకోవచ్చు అని చెప్పారు. బెస్ట్ బూత్ లెవెల్ ఆఫీసర్లకు సబ్ కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపల్ కె పద్మలత, కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య Published Date : Thu,26Jan,2023 Download Clip



విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త

గురువారం 26 జనవరి 2023 7

## ఘనంగా ఓటర్ల దినోత్సవం

అరకులోయ, జనవరి 25 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలల జాతీయ సేవా పథకం, రాజనీతి శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.కె. భరత్‌కుమార్ నాయక్, డా.సి.హెచ్.రామకృష్ణ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో చాలా ముఖ్యమైందని అన్నారు. ముఖ్య అతిథిగా పాడేరు సబ్ కలెక్టర్ వి.అభిషేక్ విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18సం. వచ్చిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును పొందాలన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 13వ ఓటర్ల దినోత్సవం సందర్భం గా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, సీనియర్ సిటిజెన్స్‌కు, బెస్ట్ బూత్ లెవెల్ ఆఫీసర్లకు సన్మానించి అవార్డులు ప్రదానం చేశారు. నూతనంగా ఓటు హక్కు పొందిన వారికి ఈపిఐసి కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఓటర్ల ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎ.వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

అరకులోయ ప్రభుత్వ & మహిళా డిగ్రీ కళాశాలలో రాజనీతిశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని. ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపి, నూతనంగా ఓటు హక్కు పొందిన వారికి ఓటరు గుర్తింపు కార్డు ను అందచేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వక్తృత్వ పోటీలలో గెలిపొందిన విద్యార్థులకు బహుమతులను అందిచి, సీనియర్ సిటిజన్లకు, బెస్ట్ బూత్ లెవెల్ ఆఫీసర్లకు సన్మానించి అవార్డులు ప్రధానం చేశారు.

ప్రభుత్వ, మహిళా డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ డా. కెబికె నాయక్, డా. సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో చాలా ముఖ్యమైనదని కావున అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని ఓటు వేయాలన్నారు.

రాజనీతిశాస్త్ర అధ్యాపకులు ఓటర్ల ప్రతిజ్ఞను చేయించారు.

ఈ కార్యక్రమ్మలో అరకులోయ తహశీల్దార్ ఎ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ కె పద్మలత ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు విజయలక్ష్మి, నాగబాబు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు





We handed over 150 New Voter Applications to Tahisldhar Arakuvalley after successful efforts of voter registration campaigns and awareness programs in the college.

# 2023-2024 Academic Year












## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

అరకులోయ, జనవరి 25, మనం న్యూస్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జాతీయ సేవ పథకం, రాజనీతి శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో 14 జాతీయ ఓటర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అరకులోయ మండల తాహసిల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో సిహెచ్ వెంకటేష్ మాట్లాడుతూ ఓటు వజ్రయుధం అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అవసరమని పేర్కొన్నారు. అర్హులైన వారు ఏక తమ ఓటు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం విస్తృత

### ఓటు హక్కు వజ్రాయుధం

వెసులుబాటు కల్పించిందన్నారు. 2011 సంవత్సరాల నుంచి ఓటర్ల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని చెప్పారు. యువత దేశ నాయకులని ఎన్నుకోవడంలో నిర్లక్ష్యం వహించకూడదన్నారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్, డాక్టర్ సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఓటు కోటకు నమోదు చేసుకోవాలని సూచించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి.నాగబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఒక ఆయుధంలా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ డి టి మత్య రాజు మాట్లాడుతూ ఓటర్ గా నమోదైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కు కలిగిన సీనియర్ సిటిజన్లను తాసిల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో దుస్సాలతో సన్మానించారు. నూతనంగా ఓటు హక్కు కలిగిన యువతకు ఓటర్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ కె స్వర్ణలత, ఎన్ఎస్ఎస్పివోలు వై విజయలక్ష్మి, పి చలపతిరావు, డిగ్రీ కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

Voter Registration Awareness & Filling Applications






# 2024-2025 Academic Year

















ANYNEWS anws.in/1398801 ప్రతీ క్షణం.. మీ కోసం

## అరకు: ఓటు వేయడం అందరి బాధ్యత

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవంను నిర్వహించారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ డా నాయక్ మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థి ఓటర్ గా నమోదు కావాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఒక ఆయుధంలా పని చేస్తుందని ఓటు వేయడాన్ని బాధ్యతగా తీసుకోవాలని అధ్యాపకులు పి.నాగబాబు అన్నారు. విద్యార్థులతో కళాశాల నుంచి రవ్వలగూడ జంక్షన్ వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.

# సాక్షి

## అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం : 26 : జనవరి : 2025

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం




అరకులోయలో ర్యాలీ నిర్వహిస్తున్న డిగ్రీ విద్యార్థులు

అరకులోయ టౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవ పథకం, రాజనీతి శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. రాజనీతి శాస్త్ర ఆధ్యాపకులు నాగబాబు, వైస్ ప్రిన్సిపాల్ పుష్పరాజు, పి. కొండబాబు పాల్గొన్నారు.

# విశాఖ టుడే

ప్రతి అక్షరం.. అవినీతిపై సమరం..

తెలుగు దినపత్రిక

ఆదివారం 26-1-2025




## జాతీయ ఓటర్ల దినోత్సవం

అరకు జనవరి 25, విశాఖటుడే:

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకు వ్యాలీ జాతీయ సేవ పథకం మరియు రాజనీతి శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో 15 జాతీయ ఓటర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థి ఓటర్ గానమోదు కావాలన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి.నాగబాబు మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ఒక ఆయుధంలా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా మండల కార్యాలయ సిబ్బంది కళాశాల సిబ్బంది విద్యార్థులు కలిసి ఒటర్స్ డే ప్రతిజ్ఞను చేసి, ఒటర్స్ డే యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ రాలిని మానవహారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే పుష్పరాజు ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు ఎన్ ఎస్ ఎస్ పి ఓ వై విజయలక్ష్మి అధ్యాపకులు ఎల్ ఎం ఎస్ గణేష్ పి సుందరిరాణి ఎస్ రాజు బి లచ్చన్న ఎస్ సొంబాబు ఎస్ సురేష్ వి కామేశ్వరరావు ఎస్ అప్పారావు, కె భవాని, కె అంబిక,కె దొన్ను, కెసునీల్ కుమార్, డిటి కె మత్స్యరాజు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ ఎస్ మత్స్యరాజు వీఆర్వోలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

# ప్రజా ప్రతిభ

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం






అల్లూరి జిల్లా/ అరకు లోయ / జనవరి 25( ప్రజా ప్రతిభ):

అరకు లోయ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవ పథకం మరియు రాజనీతి శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థి ఓటర్ నమోదు కావాలన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి,నాగబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఒక ఆయుధంలా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా మండల కార్యాలయ సిబ్బంది కళాశాల సిబ్బంది విద్యార్థులు కలిసి ఒటర్స్ డే ప్రతిజ్ఞను చేసి, ఒటర్స్ డే యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ ర్యాలీని మానవహారాన్ని చేపట్టారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే పుష్పరాజు ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు ఎన్ ఎస్ ఎస్ పి ఓ వై విజయలక్ష్మి అధ్యాపకులు ఎల్ ఎం ఎస్ గణేష్ పి సుందరి రాణి ఎస్ రాజు బి లచ్చన్న ఎస్ సొంబాబు ఎస్ సురేష్ వి కామేశ్వరరావు ఎస్ అప్పారావు, కె భవాని, కె అంబిక,కె దొన్ను, కె సునీల్ కుమార్, డిటి కె మత్స్యరాజు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ ఎస్ మత్స్యరాజు వీఆర్వోలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

Voter Registration Awareness & Filling Applications







